

# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 23 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


## వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలి
### అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



**ఖమ్మం, ఆగస్టు 22(మనం న్యూస్):** ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధర దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి సెంటర్, చర్చ్ కాంపౌండ్, ప్రకాష్ నగర్ లలోని చౌక ధరల దుకాణాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిర్వహించే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను పరిశీలించారు. సమయ పాలన పాటించాలని, ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఖచ్చితంగా దుకాణాలు తెరిచి వుంచాలని ఆయన తెలిపారు. ప్రతి షాపులో ఆర్డీవో చే జారీచేసిన ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించాలన్నారు. మూసివున్న, ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించని దుకాణాలకు షోకాజ్ నోటీసు జారిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల డిటి సురేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# తుమ్మల అనుచరుల తిరుగుబాటు



- 4 మండలాల నాయకులు సమావేశం
- పాలేరులో పోటీ చేయాలంటూ ఒత్తిడి
- కాంగ్రెస్‌లోకి తుమ్మల వెళ్తారని ప్రచారం



పాలేరులో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అనుచరులు తిరుగుబాటు జెండా ఎత్తారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశమై కేసీఆర్ తీరును ఎండగట్టారు. పాలేరు టికెట్‌ను తుమ్మలకు నిరాకరించి ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డికి ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. తప్పకుండా పాలేరు బరిలో ఉండాలని, లేకుంటే కాంగ్రెస్‌లోకైనా వెళ్లాలని పలువురు సూచించినట్లు తెలిసింది.

**ఖమ్మం, ఆగస్టు 22(మనం బ్యూరో) :**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా రాజకీయాల్లో అగ్రగణ్యుడు. జిల్లా అభివృద్ధిలో తనదైన పాత్ర ఉంది. సత్తుపల్లి నుండి రాజకీయ ఓనమాలు నేర్చుకున్న తుమ్మల పలుమార్లు మంత్రిగా పని చేశారు. సత్తుపల్లి రిజర్వేషన్ మారాక ఆయన ఖమ్మం వచ్చారు. 2009లో ఖమ్మం నుండి ఎంఎల్‌ఏ గెలుపొందారు. అనంతరం జరిగిన 2014 ఎన్నికల్లో టిడిపి నుండి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత ఆయన బిఆర్‌ఎస్లో చేరి మంత్రి పదవి స్వీకరించారు. పాలేరులో రాంరెడ్డి వెంకటరెడ్డి మరణానంతరం వచ్చిన ఉప ఎన్నికల్లో తుమ్మల పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా పాలేరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లు, సాగునీటి కల్పన ఆయన కాలంలోనే జరిగింది. భక్తరామదాసు ప్రాజెక్టును ఆరు నెలల్లోనే పూర్తి చేయించగలిగారు. కరువు మండలమైన తిరుమలాయపాలేనికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేశారు. అలాంటి తుమ్మల 2018 ఎన్నికల్లో పాలేరులోనే పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత కొద్దిరోజులు రాజకీయాలకు దూరంగా ఉన్నా ఈ ఏడాది జనవరి నుండి పాలేరులో తిరిగి పర్యటనలు ప్రారంభించారు. కాంగ్రెస్ 6లో..



## సరదాగా కాసేపు...!
### - కొత్తగూడెంలో పొంగులేటి మార్నింగ్ వాక్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22(మనం ప్రతినిధి) :** నిత్యం ప్రజలతో మమేకమై వారి కష్టాసుఖాల్లో పాలుపంచుకుంటూ తనవంతు సాయం చేసే తత్వం కలిగిన తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం ఉదయం 'మార్నింగ్ వాక్ ' పేరుతో సరదాగా కాసేపు గడిపారు. వాకర్స్ తో మాట్లాడుతూ.... పిల్లలతో ఆటలాడుతూ... సుమారు రెండు గంటలపాటు కాలక్షేపం చేశారు. రాబోయే ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాగానే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి వాకర్స్ తో పేర్కొన్నారు.

## పార్టీ సభ్యులే నా కుటుంబం

- పార్టీని వీడిన వారు అవాకులు చెవాకులు పేలారు
- ఈకనూ పీకలేకపోయారు..
- మంత్రి పువ్వాడ సంచనల కామెంట్స్




**ఖమ్మం, ఆగస్టు 22(మనం బ్యూరో):** నాకంటూ ఉన్న పెద్ద కుటుంబం నా పార్టీ సభ్యులే.. అందుకు అధినేత కేసీఆర్‌కి ధన్యవాదాలు. నన్ను ఇంతలా ఆదరించే అభిమానం ప్రేమ ఉన్నందుకు గర్వంగా ఉంది..మీరేనా బలగం.. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి మీరే కారణమంటూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం వీడియోస్ కాలని లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొందరు పార్టీని వీడి అవాక్కులు చవాక్కులు పేలారు. నాతోపాటు ఖమ్మం జిల్లా నుండి, ఖమ్మం నియోజకవర్గం నుండి ఎంత మందిని తీసుకుపోతానో అని సవాల్ చేసిన వారు కనీసం ఈక ను కూడా పికలేకపోయారన్నారు. పార్టీ అంటే అద్భుత అవకాశం.. గులాబీ జెండా మనకు అండ.. మన ఖమ్మం నియోజకవర్గంలో అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నాం.. ఖమ్మం ఎన్నికల సభలో పువ్వాడ అజయ్ ను గెలిపించండి మిమ్మల్ని పువ్వుల్లో పెట్టుకుని చుసుకుంటాడు అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగానే ఖమ్మం ప్రజల్ని పువ్వుల్లో పెట్టుకుని చూసుకున్నారని అన్నారు. గడచిన రెండు ఎన్నికల్లో ఏటికి ఎదురీది నన్ను రెండుసార్లు గెలుపించుకున్నారు. అది నేను ఎప్పుడూ మరిచిపోలేను.. అది ఎప్పటికీ మరిచిపోలేను. మీరు 6లో..

# రైతుల అభివృద్ధి కోసం రైతు ఉత్పత్తిదారుల సంఘాలు

## తెలంగాణ రాష్ట్ర నాబార్డు సిజిఎం చింతల సుశీల



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22 (మనం న్యూస్) :** రైతుల అభివృద్ధి కోసమే రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్' చింతల సుశీల' పేర్కొన్నారు. స్థానిక సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో 2019 సంవత్సరంలో 'కాకరవాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని' కంపెనీ ఆక్ట్ కింద ఏర్పాటు చేసుకున్న సంఘాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతులకు వ్యవసాయ అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు ఉత్పత్తి కంపెనీల ద్వారా నాణ్యమైన విత్తనాలను ,నాణ్యమైన పురుగుమందులను, ఫెర్టిలైజర్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. నాబ్‌కసాన్ నేషనల్ బ్యాంక్ మరియు రూరల్ బ్యాంక్ ద్వారా క్రెడిట్ లింకేజీ సదుపాయం కల్పించి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు .రైతు ఉత్పత్తిదారుల సంఘాలు వారు పండించిన పంటలకు వారే నేరుగా మార్కెట్ చేసుకునే విధంగా సదుపాయం కల్పించాలని ఉందన్నారు. మరియు రైతుల పండించిన పంటలను ఈ రాష్ట్రంలో కాకుండా దేశంలోని అన్ని సుదూర ప్రాంతాలకు మరియు విదేశాలకు ఎగుమతులు చేసేందుకు నేషనల్ మార్కెట్ ప్లాట్ ఫామ్ లో అవకాశం కలుగుతుందన్నారు. కాకరవాయి ఎఫ్‌సిఎల్ 2020 నుండి 23 వరకు రైతులకు అందినటువంటి ఇన్పుట్ సర్వీస్ పరిశీలించి కాకరవాయి ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్స్ ను మరియు పాపి సంస్థ సభ్యులను ముఖ్యంగా అభినందించినారు.అనంతరం సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జీవనోపాది లపై శిక్షణ పొందిన మహిళలకు సుమారుగా 35 మందికి డిసిసిబి బ్యాంక్ తిరుమలాయ పాలెం ద్వారా లోన్ కాన్సెంట్ లెటర్స్ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో తయారైన పాలను పెద్ద పెద్ద కంపెనీలు కొనుగోలు చేసి ఎడిషన్ చేసి ఎక్కువ రేటుకు తిరిగి అదే రైతులకు అమ్మడం జరుగుతుంది అని తద్వారా పెద్ద కంపెనీ లాభాలు ఆశిస్తున్నాయని, రానున్న రోజుల్లో పాల సేకరణ మహిళలు నేరుగా చేసి నెయ్యి, వెన్న ,పెరుగు మొదల ఉత్పత్తులను తయారుచేసి అధిక లాభాలను పొందాలని మహిళలకు సూచించారు. భవిష్యత్తులో మహిళలు కూడా ఒక ఎఫ్.పి.సి కంపెనీ లాగా ఏర్పాటై ఐక్యతతో అభివృద్ధి చెందాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ ఉత్పత్తులను వాడాలని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో అధికంగా యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని, అదేవిధంగా క్రిమిసంహారక రసాయన మందులను కూడా తగ్గించుకోవాలని భూసారాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ ఉత్పత్తులను వాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి సీఈవో అట్లూరి. వీరబాబు , నాబార్డ్ ఏజీఎం సుజిత్, శ్వేతా సింగ్ , తిరుమలాయ పాలెం మండల ఏవో. సీతారాం రెడ్డి , సాయి స్వచ్ఛంద సంస్థ ఈ.వెంకన్న , కాకరవాయి ఉ్కఇఔ చైర్మన్ మోరపాక నాగయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ స్రవంతి , ఏ ఈ ఓ ప్రదీప్.,కాకరవాయి మిల్క్ ప్రొడ్యూసర్ సొసైటీ చైర్మన్ కట్కూరి. జ్యోత్స్న, మరియు మోరపాక. మాధవి, ముజాహిద్ పురం సర్పంచ్ శ్రీమతి. యాకమ్మ,ఖీ. ధనలక్ష్మి, ఎన్. మల్లేశ్వరి, నాగమ్మ, జి. అనిత తదితరులు మరియు కాకరవాయి గ్రామ సర్పంచ్ శ్రీమతి మౌనిక శ్రీనివాస్ మరియు కాకరకాయ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో కట్కూరి శ్రీనివాసరెడ్డి డైరెక్టర్స్ కొప్పెర.రాంబాబు, గుండాల.లింగయ్య , పల్లా. వెంకటరెడ్డి ,సురిగి. రాములు, గుండాల. ఎల్లయ్య, జీ. శ్రీశైలం, కే. సురేష్ పాల్గొన్నారు.

# పత్రికా విలేకరులకు కెసిఆర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22 (మనం న్యూస్) :** కుల పత్రికలలో, వార్తలను రాసే, పనిచేసే విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వనని కెసిఆర్ తీవ్రంగా విమర్శలు చేయడాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని కార్యదర్శి సివై పుల్లయ్య ఒక పత్రిక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. కెసిఆర్ వ్యాఖ్యలను, అహంకార పూరితమైన మాటలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా నిరశించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను గుర్తు చేస్తూ, ప్రజలను చైతన్యం చేస్తు పత్రికలు మన విధులను రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం నిర్వహిస్తుంటే, కెసిఆర్ తన అతి నిరంకుశంగా పత్రికల పట్ల వ్యవహరించుట ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదని ఆయన విమర్శించారు. మన ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలను విశ్లేషిస్తూ వార్తలు రాస్తే సహించలేని స్థితిలో కేసీఆర్ ప్రభుత్వం భ్ర మలలో జీవిస్తున్నదని,తన తప్పులను గుర్తించి సరి చేసుకోకుండా, పత్రికల మీద తేలికగా విరుచుకు పడటం, అక్కస్సును వెళ్లగక్కడం సరైనది కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పత్రికల ఎడల మాట్లాడుతున్న భాషనుమార్చుకోవాలని, విలేకరులను తేలికగా లెక్కేసి మనస్థాపన కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయటం సరైనది కాదని ఆయన అన్నారు.

# దాసరి మంగమ్మ మృతి

**నేలకొండపల్లి, ఆగష్టు 22(మనం న్యూస్) :** తెలంగాణ ప్రగతిశీల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నేలకొండపల్లి మండల నాయకులు దాసరి వీరబాబు అలియాస్ వంశీ మాతృమూర్తి మంగమ్మ(54) మంగళవారం నేలకొండపల్లిలో అనారోగ్యంతో చనిపోయినారు. మంగమ్మమృతి కి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నేలకొండపల్లి మండల కమిటీ తరపున, తెలంగాణ ప్రగతిశీల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఐ ఫ్ టీ యు, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ పి కే స్,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఏ ఐ పి కే స్, నేలకొండపల్లి మండల కమిటీలు తరపున, ప్రగతిశీల మహిళా సంఘం ,యువజన సంఘం పి వై ఎల్, ప్రగతిశీల పజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు, పగి డికత్తుల రామదాసు, చిర్రాభిక్షం, దామాల రామదాసు, రాయబారపు యోహాను, తేజావత్ అరుణ , వడ్లమూడి సతీష్, బచ్చలకూర శ్రీనివాసరావు బీ. స్టీవెన్, గాదె నరసింహారావు, కొలికపొంగు సీతారాములు, శీలం వీరాంజనేయులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో

# జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు



**నేలకొండపల్లి, ఆగస్టు 22 (మనం న్యూస్) :** కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం రాయగూడెం ఎస్సి కాలనీ లో డోర్ టూ డోర్ వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను గడపగడపకు తిరిగి ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు ఇచ్చి అమలు చేయని పథకాలు గురించి వివరించారు. కెజి టు పిజి, ఉచిత విద్య,.ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి..నిరుద్యోగులకు ఉద్యోగాలు., మైనారిటీలకు 12% రిజర్వేషన్ చేస్తానన్న హామీలను నేటి వరకు అమలు చేయడం లేదని ప్రజలకు వివరించారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.1) ఇంటినిర్మాణానికి ఐదు లక్షల రూపాయల సాయం2)రైతులకు రెండు లక్షల రుణమాఫీ3)మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు4)భూమి లేని నిరుపేదలకు ప్రతి ఏడాది 12000 వేలు5)గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇవ్వడం లాంటి పథకాలు అమలు చేస్తామని ప్రజలకు వివరించారు.

# నేలకొండపల్లికి చారిత్రక ఆధ్యాత్మికత ప్రాధాన్యత

## బ్రహ్మగిరి ఎమ్మెల్యే ఎల్బీ మహాపాత్రో



**నేలకొండపల్లి, ఆగష్టు 22(మనం న్యూస్) :** నేలకొండపల్లి అత్యంత చారిత్రిక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన కేంద్రమని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బ్రహ్మగిరి శాసనసభ్యులు ఎల్ బి మహాపాత్రో అన్నారు బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా పాలేరు అసెంబ్లీలో పర్యటిస్తున్న మహాపాత్రో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలిసి నేలకొండపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల పార్టీ ఘన స్వాగతం పలికింది. తొలుత నేలకొండపల్లిలోని బౌద్ధారామాన్ని సందర్శించిన మహాపాత్ర తదుపరి నేలకొండపల్లిలోని ప్రాచీన వెంకటేశ్వరని ఆలయాన్ని సందర్శించి పూజలు జరిపి భక్త రామదాసు మందిరాన్ని సందర్శించిన మహా పాత్ర మీడియాతో మాట్లాడుతూ ఇంత చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాన్ని గత పాలకులు అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడం శోచనీయం అన్నారు. తాను కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖామాత్యులు కిషన్ రెడ్డి గారితో మాట్లాడి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం బిజెపి మండల సమావేశంలో పాల్గొన్న ఆయన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ అవినీతి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని భారతీయ జనతా పార్టీ సరైన ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్నారని ఈ నేపథ్యంలో పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మహాపాత్ర అన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారంతా మరలా టిఆర్ఎస్ పార్టీలోనే చేరతారని భావనలో ప్రజలు ఉన్నారని కాంగ్రెస్ తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయిందని మహాపాత్ర అన్నారు బిజెపి బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 27వ తేదీన ఖమ్మం నగరానికి రానున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున నేలకొండపల్లి నుండి బిజెపి కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం బోధలబండ గ్రామంలో మిలిటరీలో పనిచేస్తున్న జవాన్ల కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు సన్మానం చేశారు పైనంపల్లి గ్రామంలో ఎస్సీ మోర్చా నాయకుడు సూర్య పల్లి జ్ఞాన రత్నం ఇంట్లో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు కేంద్రం నిధులతో నిర్మిస్తున్న కోదాడ రహదారి నిర్మాణ పనులను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు ఇటీవల పార్టీలో చేరిన కొత్తూరు వార్డు సభ్యుడు పాగతి సుధాకర్ కుటుంబ సభ్యుల్ని అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు మన్నే కృష్ణారావు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, షరీఫ్ ఉద్దీన్ మోయిన్ ,వీరెల్లి లక్ష్మయ్య ,పాగర్తి సుధాకర్ ,నాగాచారి ,మన్నే రాధాకృష్ణ, కాలింగ్ వెంకటేశ్వర్లు, చల్ల మల్లేష్, కాసాని ఉదయ్, పాలకుర్తి ధను మూర్తి, శ్రీకాంత్, గోపి ,బ్రహ్మం ,ఉదయ్ ,వీరబాబు, నాగేశ్వరరావు ,రాము ,రాజు, బ్రహ్మం, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ కి సండ్ర కృతజ్ఞతలు



**సత్తుపల్లి, ఆగస్టు 22(మనం న్యూస్):** :తనపై నమ్మకంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా ఖ్రకటించటం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాదు నందు కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

# జర్నలిస్టుల పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ కు వినతి



**మధిర,ఆగస్ట్22(మనం న్యూస్):** సుదీర్ఘకాలంగా అమలు గాని హామీలుగా నియోజకవర్గంలో మిగిలిపోయిన జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుకు టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామోజు యోగేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. మధిరలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం ఆయనను రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల తొలుత అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందజేయడం జరిగిందని అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన దళిత బంధు బీసీబంధు మైనార్టీ బంధు లతో పాటు గృహలక్ష్మి పథకంలో అర్హులైన జర్నలిస్టులందరికి ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ను పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ గతంలో, సోమవారం మౌలికంగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాల పంపిణీకి కార్యాచరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే మధిర నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా తన వంతు బాధ్యతగా కృషి జరుగుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాగి బాలస్వామి, తమ్మారపు బ్రహ్మం, ఏబీఎన్ లక్ష్మణ్ కిషోర్ రామ్ గంగాధర్, మువ్వా రామకృష్ణ, సూర్య సీతారాములు,పసుపులేటి శీను,మనం అరుణ్ శ్రీధర్, మధుబాబు, దుబాసి రాజేష్,గణేష్, పల్లపోతు ప్రసాద్, శ్యాం బాబు లతోపాటు పలువురు ఉన్నారు.

# మిర్యాల నారాయణ గుప్తా 41వ వర్ధంతి



**మధిర, ఆగస్ట్22(మనం న్యూస్):** మధిర గాంధీ బిరుదాంకితులు, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, కీర్తిశేషులు దేశభక్త మిర్యాల నారాయణ గుప్తా 41వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులైన కురువెళ్ళ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ మిరియాల నారాయణగుప్త సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కళ్యాణ మండప అధ్యక్షులు ఇరుకుళ్ల లక్ష్మీనరసింహారావు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చారు గుండ్ల వెంకట లక్ష్మీనరసింహారావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్రావు, రిటైర్డ్ ఎండిఓ మాధవరపు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా పుల్ల ఖండం చంద్రశేఖర్, పుల్ల ఖండం సత్యనారాయణమూర్తి, ఆర్యవైశ్య సంఘం మధిర టౌన్ ప్రధాన కార్యదర్శి వంగవీటి రాజశేఖర్, రిటైర్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పారుపల్లి వెంకటేశ్వరరావు మరియు కళ్యాణ మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగరేస్తాం...

## కెసిఆర్ కు బహుమానంగా ఇద్దాం : విలేకరుల సమావేశంలో లింగాల కమల రాజు



**మధిర,ఆగస్ట్22(మనం న్యూస్):** మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధు,పల్లా రాజేశ్వర్ రెడ్డి విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కు లింగాల కమల రాజు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు . మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నికల తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది అని,అదే విజయాల పరంపర అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగుతోంది అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు జడ్పీ చైర్మన్.కార్యకర్తలు కష్టపడి పనిచేయడం వల్లే బిఆర్ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో ఘన విజయం సాధించి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ చెత్తను చాటిందని, మధిర గడ్డపై అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. కెసిఆర్ కు మధిర నియోజకవర్గం కానుకగా ఇద్దామని వారు అన్నారు. మధిరతో పాటు వంద స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచి ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటు చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ని విమర్శించే అర్హత భట్టి విక్రమార్కకి లేదు అన్నారు. మధిరలో వంద పడకల ఆసుపత్రి, ట్యాంక్ బండ నిర్మాణం, సమీకృత మార్కెట్ నిర్మాణం పాటు మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ నాలుగున్నర సంవత్సరాల జడ్పీగా ఉన్న తను నిర్వహించానని ఎమ్మెల్యే గెలిస్తే మధిర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతానని తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. లింగాల కమల రాజు గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు లాభం,భట్టి విక్రమార్కను గెలిపిస్తే భట్టి కుటుంబానికి మాత్రమే లాభం చేకూరుతుందని, నిత్యం ప్రజల్లో కష్టసుఖాలలో ఉండే వ్యక్తి కావాలో,హైదరాబాద్ లో ఉండే వ్యక్తి కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి అని తెలిపారు.

# కందాళను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..

## బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్



**ఖమ్మం రూరల్, ఆగష్టు 22(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డికే టికెట్ కేటాయించిన సందర్భంగా ఖమ్మం రూరల్ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్ ఆధ్వర్యంలో రూరల్ మండలం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. నాయుడపేట హనుమాన్ టెంపుల్ నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్. సూడా డైరెక్టర్ గూడా సంజీవ్ రెడ్డి, రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న, మారెమ్మ గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ గుడిబోయిన దర్గయ్య,సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్, సోషల్ మీడియా అధ్యక్షులు గద్దె సతీష్ ,బీసీ సెల్ కార్యదర్శి నాశబోయిన కనకయ్య,ఖిఇ సెల్ అధ్యక్షులు కొమరబత్తిని మురళి, ముత్యం కృష్ణ రావు.వెంపటి రవి, వెంపటి ఉపేందర్,యాత్ అధ్యక్షులు గొర్రాజు శంకర్ రాజు, రెడ్యానాయక్,గరుడ రమేష్ ,పెద్దతండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ మోహన్, ఉపాధ్యక్షులు వెలుగు సుధాకర్, కార్యదర్శి చీరాల వీరభద్రం,మానుకొండ శ్రీనివాస్, ఈటె కిషోర్, మేడబోయిన నాగేశ్వరావు, పొన్నెబోయిన అంజిబాబు, బోయన కృష్ణ,అన్ని గ్రామాల సర్పంచు లు ఎంపీటీసీ లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో టీపీసీసీ సభ్యులు రాయల పర్యటన



**తిరుమలాయపాలెం, ఆగస్టు 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం అజ్మీరా తండా గ్రామంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పర్యటించారు. వరి నాటు కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలను రాయల నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆయన దృష్టి కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని నాగేశ్వరరావు విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరి సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ అజ్మీరతండా సర్పంచ్ బానోతు రవి తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు బ్రమయ్య అజ్మీర దేశ్య లింగా శ్రీనివాస్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజని పాలేరు సేవాదళ్ కన్వీనర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు ఆనంద్ లింగయ్య బాబు మరియు తదితరులు పాల్గొన్నారు

**చవాన్ రామచంద్రు కి నివాళులు**

మండలంలోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో గుండె పోటుతో మరణించిన చవాన్ రామచంద్రు చిత్ర పటానికి టీపీసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ అజ్మీరతండా సర్పంచ్ బానోతు రవి తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు బ్రమయ్య అజ్మీర దేశ్య లింగా శ్రీనివాస్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజని పాలేరు సేవాదళ్ కన్వీనర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు ఆనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి 'సోనియమ్మ సారె'

## – మహిళలకు చీరలు పంపిణీ చేసిన బాలాజీ నాయక్



**ఏన్కూరు, ఆగస్టు 22(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే ఆశావాహి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు బానోత్ బాలాజీ నాయక్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'సోనియమ్మ సారె' పేరుతో నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని హిమామనగర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ దంపతులు ఇంటింటికి తిరిగి మహిళలకు పసుపు-కుంకుమ, చీరలు పంపిణీ చేసి, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. గ్రామంలోని మహిళలు, వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు నరసింహారావు, వెంకటేష్, సంతోష్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో తెల్లం వెంకటరావు కు సన్మానం



**భద్రాచలం ఆగష్టు 22(మనం న్యూస్) :** భద్రాచలం యాదవ సంఘం ఆధ్వర్యంలో, భద్రాచలం నియోజకవర్గ, బిఆర్ఎస్ అభ్యర్థిగా,తెల్లం వెంకట్రావు కి శాసన సభ్యులుగా, టికెట్ వచ్చిన సందర్భంగా వెంకట్రావు ని పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు మాట్లాడుతూ,భద్రాచలం యాదవ సంఘం భవన నిర్మాణానికి త్వరలోనే సుమారు 50 లక్షల రూపాయలతో యాదవ సంఘం భవన్ కి ఏర్పాటుకి కృషి చేస్తానని అదే విధంగా యాదవ సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా భద్రాచలంలో అంతర్భాగంగా ఉండి ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపడం...భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం అభివృద్ధి,గోదావరి వరద నివారణకు కరకట్టల నిర్మాణం చేయడం వంటి వాటిపై కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి హామీ ఇవ్వాలని యాదవ సంఘం నాయకులు కోరారు...ఈ కార్యక్రమంలో భద్రాచలం యాదవ సంఘం ప్రెసిడెంట్ జెట్టి రామకృష్ణ యాదవ్ వైస్ ప్రెసిడెంట్ గోసుల శ్రీనివాస్ యాదవ్,మరియు యాదవ సంఘం సీనియర్ నాయకులు రాసాల నరసయ్య జంగిలి సంపత్ యాదవ్,అలాగే యాదవ సంఘం యూత్ నాయకులు గోళ్ళ గణేష్, సాని ముత్యాలరావు,అశోక్,గోళ్ళ రామకృష్ణ,బాసు బోయిన అజయ్, సాయి,జక్కుల అజయ్, రాంబాబు శ్రీను, సైదులు, రామకృష్ణ,మొత్తం 50 మంది వరకు పాల్గొన్నారు

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా



**భద్రాచలం ఆగస్టు 22( మనం న్యూస్):** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఏంవిఎస్ నారాయణ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్వి ప్రసాద్ ల నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ పి ఎస్95 పెన్షనర్లకు మినిమం 9వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని మెమోరాండం సమర్పించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఈపీఎస్ 95 ఫన్షనర్ల సమస్యలతో కూడిన మెమోరాండమును పంపమని కోరి సమర్పించారు. ఈ ధర్నాకు కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోటేశ్వరరావు (జి సి సి) అజయ్ కుమార్ (బిపిఎల్) బంధు నరసింహారావు (కోల్ మైన్స్) ఎమ్ వి ఎస్ ఎస్ నారాయణ (ఆర్టీసీ) జిల్లా అధ్యక్షులు చల్లగొల్ల నాగేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు నాయకులు మాదిరెడ్డి రామ్మోహనరావు. పరిటాల సుబ్బారావు. డి కృష్ణమూర్తి. యే టకాని సత్యనారాయణ కిషన్ రావు తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు ఎంవీఎస్ నారాయణ బందు నరసింహారావు డీజే ఎల్వీ దాసు. టి శివప్రసాద్. నాళం సత్యనారాయణ పురుషోత్తం తదితరుల నాయకత్వంలో సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జే రామారావు కి వినతిపత్రం అందచేశారు.

## బీసీ బంద్ ఫైనల్ లిస్టుతో ఎమ్మెల్యే కి సంబంధం లేదు

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్



**భద్రాచలం ఆగష్టు 22( మనం న్యూస్):** బీసీ బందు బి.ఆర్.ఎస్ పార్టీ ఏజెంట్ల బందుగా మారిందని, ఫైనల్ లిస్ట్ తో ఎంఎల్ఏకు ఎలాంటిసంబంధమూలేదని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బిసి బంధు లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఏ ఒక్కరి పేరును గాని సెలెక్టెడ్ లిస్టును గాని ఎంఎల్ఏను అధికారులు అడగటం జరగలేదని, కనీసం ఎమ్మెల్యే కి సమాచారం ఇవ్వకుండానే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎంపీడీవో లు అధికార పార్టీ నాయకులే లిస్టును ఫైనల్ చేశారని తెలిపారు. పైగా గ్రామాలలో ఎమ్మెల్యే ఫైనల్ లిస్ట్ అంటూ ప్రచారం చేయటం సమంజసం కాదని తెలిపారు. కనీసం అభ్యర్థుల ఎంపిక గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా ఎమ్మెల్యే ఫైనల్ లిస్ట్ అంటూ ఆయన పేరుని బధనం చేసే విధంగా వ్యవహరించటం సరైన పద్ధతి కాదని సూచించారు. ఎంపీడీవోలు, అధికార పార్టీ నాయకుల వ్యవహార శైలి గిరిజన ఎమ్మెల్యేను అవమాన పరిచే విధంగా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తావని ఆయన ప్రకటన ద్వారా తెలిపారు.




## సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆగ్రహం

**పినపాక, ఆగష్టు 22(మనం న్యూస్) :** ప్రతీ మూడునెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకాకపోవడంపై పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశానికి పూర్తిస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశం జరిగింది. 6 గురు సర్పంచ్లు,ఆరుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. పలు ప్రధాన శాఖల అధికారులైతే డుమ్మా కొట్టారు. సర్పంచులు హాజరు కాకపోవడం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దుర్గా భవాని, ఎంఈఓ వీరస్వామి, పశు వైద్యాధికారి బాలకృష్ణ చౌహాన్, ఇరిగేషన్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. భూపాలపట్నం సర్పంచ్ మాట్లాడుతూ తమ పంచాయతీకి స్థలం కేటాయించాలని సర్వసభ్య సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, సూపరెంటెంట్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## మురికిగుంటలలో గంబుషియా చేపలు



**పినపాక, ఆగష్టు 22(మనం న్యూస్ ):** పినపాక, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మురికినీటి గుంతల్లో దోమలార్వా వృద్ధి చె ం ద క ు ం డా నివారించేందుకు గంబుషియా చేపలను వదినట్లు మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, శృతి తెలియజేశారు. మంగళవారం మండలంలోని పినపాక గ్రామంలో మెడికల్ ఆఫీసర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో పంచాయతీలలోని బురద నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో స్థానిక సర్పంచ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, జానంపేట గ్రామంలో డాక్టర్ శృతి ఆధ్వర్యంలో మురికినీటి గుంతలో గంబుజియా చేపలను వదిలారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లు దుర్గ భవాని, శృతి లు మాట్లాడుతూ గంబుషియా చేపలు వదలడం ద్వారా దోమల గుడ్లను ఈ చేపలు ఆహారంగా తీసుకుంటాయని తెలిపారు. గంబుజియా రకానికి చెందిన చేప పిల్లలను తెప్పించి మండల వ్యాప్తంగా నీటి గుంటల్లో వదులుతున్నామని తెలిపారు . తద్వారా దోమల వ్యాప్తి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## చిట్టి సతీష్‌ని పరామర్శించిన రేగా కాంతారావు

**కరకగూడెం, ఆగస్టు 22 (మనం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిట్టి. సత్తిష్ ని ఎంఎల్ఏ రేగా కాంతారావు మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాయం.రాజబాబు నాయకులు అక్కడ రెడి వెంకట్ రెడ్డి పూజరి క్రిష్ణ,పసునూరి. అంజయ్య,బైరిచెట్టి.చిరంజీవి,ఎస్ డి పజల్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తును సమర్పించిన విజయ్ గాంధీ

**బూర్గంపహాడ్, ఆగష్టు 22 (మనం న్యూస్):** డీసీసీ అధ్యక్షులు పెద్దలు పొదెం వీరయ్య ఆశీస్సులు-సూచనల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి టికెట్ కోసం మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో.పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవ్ రెడ్డి అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రముఖ న్యాయవాది భజన సతీష్ కుమార్ అశ్వాపురం మండల యస్సి సెల్ నాయకులు మచ్చా నరసింహారావు-మానాది సైదుల్-సంపత్-సురేష్-కాంగ్రెస్ మండల పెద్దలు వర్స లక్ష్మయ్య-కాక రాములు-మణుగూరు మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణు-మండల నాయుకులు పగిల్ల సతీష్-తెల్లం నగేష్-సర్పంచులు బట్టా సత్యనారాయణ-తాటి వీరాంజనేయులు-పాయం వెంకటేశ్వర్లు-మాజీ సర్పంచ్ బొర్రా శ్రీను-యువజన నాయకులు హరీష్ యాదవ్-చిర్రా నాని యాదవ్-కాక సర్వేశ్-షేక్ షకీల్-తిరుపతి-కోర్స వెంకటేశ్వర్లు-బట్టా విజయ్ గాంధీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేగాని మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన గుంటుపల్లి



**బూర్గంపహాడ్, ఆగష్టు 22 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం టికెట్ కైవసం చేసుకున్న పినపాక ని యొ ా జ క వ ర ్గ ఎ మ ్మె ల్యే , భ ద్రా ద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నీ ఎంఎల్ఏ కాంప్ కార్యాలయం లో సారపాక గ్రామ వాసి ఐటీసీ సివల్ కాంట్రాక్టర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు గుంటుపల్లి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుల బోకే తో శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు రామకృష్ణ స్నేహ బృందం పాల్గొని రేగాకి శుభాకాంక్షలు తెలిపారు.



## కాంతారావును మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**కరకగూడెం, ఆగస్టు 22 (మనం న్యూస్):** ఎంఎల్ఏ రేగా కాంతారావుని ఆయన స్వగృహం కొర్నవల్లి గ్రామంలో కరకగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుల సోమయ్య గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మంత్రిగా చూడటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తని కలుపుకొని పోయి అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు కొమరం.రాంబాబు,కరకగూడెం సర్పంచ్ ఊకె.రామనాథం, నాయకులు కొంపెల్లి పెద రామలింగం,ఎలిపెద్ది. శ్రీనివాసరెడ్డి, అక్కిరెడ్డి వెంకట్ రెడ్డి,బుడగం.రాము పజల్,సలుగు.బిక్షపతి,తాటి. వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## రేగాను సన్మానించిన మైనార్టీ నాయకులు



**కరకగూడెం, ఆగస్టు 22 (మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగా కాంతారావున్ను ప్రకటించడం పట్ల కరకగూడెం ముస్లిం మైనార్టీ నాయకులు మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కుర్నవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కో-ఆప్షన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ పినపాక నుండి భారీ మెజారిటీతో రేగా కాంతారావు గెలిపించుకుంటామన్నారు. అనంతరం విప్ రేగా మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చేయడంతోపాటు నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నందుకే సీఎం కేసీఆర్ తనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళికా మైనార్టీ నాయకులు పఠాన్ యాకుబ్ ఖాన్,సయ్యద్ ఫజల్ హుస్సేన్ ,పఠాన్ అక్బర్ ఖాన్,షేక్ ఖలీల్ పాషా,సమీర్ ఖాన్,ఖ్రమున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు మీడియా ప్రతినిధుల అభినందనలు



**దమ్మపేట, ఆగస్టు 22(మనం న్యూస్) :** ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావును పలువురు ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు కలిసి అభినంద నలు తెలిపారు. అశ్వారావు పేట నుండి పోటీ చేసేందుకు మళ్లీ అవకాశం వచ్చినందుకు అభినందనలు తెలిపారు.

## అంబరాన్నంటిన సంబురాలు

### మళ్లీ మెచ్చాదే విజయం



**దమ్మపేట, ఆగస్టు 22(మనం న్యూస్) :** మెచ్చా నాగేశ్వరరావుకు బిఆర్ఎస్ టికెట్ కేటా యించినందుకు ఆ పార్టీ శ్రే ణులు మండల కేంద్రాల్లో సంబురాలు జరిపారు. పలవురు నాయకులు ఎంఎల్ఏ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వెళ్లిన వారందరితో ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు.

**స్వగ్రామంలో సంబురాలు....**

ఎమ్మెల్యే స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో గ్రామస్థులు అందరూ ఆనందంగా ఎమ్మెల్యే నివాసంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ రాజినేని పుల్లయ్య,తాటి వాసు,తాటి నరేష్,తాటి సురేష్,తాటి వెంకటేశ్వరరావు,కట్టం మంగయ్య, కొర్సా సాగర్, మెచ్చా వేదరాజు,పొట్ట ఎరప్ప,సవళం రవి,పెనుబల్లి వెంకటేష్,రజినీ రాంబాబు,కొమరం చంటి,తదితరులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు మెచ్చా నాగేశ్వరరావు అని, రానున్న ఎన్నికల్లో సైతం తప్పక విజయం సాధిస్తారని వచ్చిన వారందరూ ధీమా వ్యక్తంచేశారు

## ఘనంగా చిరంజీవి బర్త్డే వేడుకలు



**దమ్మపేట, ఆగస్టు 22(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ నేత్రదానం, రక్తదానం, వంటి సేవా కార్యక్రమాలే కాకుండా తెలుగు సినిమా పరిశ్రమలో ఎంతోమందికి అన్నయ్యగా ఉంటూ ఓ రోల్ మోడల్ గా సినీరంగంలోకి రావాలి అనుకునే వారికి స్ఫూర్తిగా నిలిచిన డా.పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులుగా గర్వంగా ఉంది అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని కోరారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహమాన్,జగన్,దాసరోజు రామారావు.పోతురాజు మహేష్, రేళ్ల సతీష్,జంగా చంద్రశేఖర్,చిన్నశెట్టి మధు. పలువురు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కు ఘనస్వాగతం

### టికెట్ కేటాయించడంపై పెద్ద ఎత్తున సంబరాలు..



**ఇల్లందు, ఆగస్టు 22 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా హరిప్రియ నాయక్ ను ప్రకటించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. హైదరాబాదు నుండి మంగళవారం ఉదయం బయ్యారం చేరుకున్నారు. బయ్యారం నుండి ఇల్లందు చేరుకోవడానికి చాలా సమయం పట్టింది. ఉదయం 8 గంటలకు బయ్యారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు . అక్కడ కార్యక్రమం పూర్తిచేసుకుని బయలుదేరగా ఊరూరా సంబరాలు సత్యనారాయణపురం. స్టేజి అనంతరం గంధంపల్లి.కొత్తపేట. నామాలపాడు. నెహ్రూ నగర్. వేములవాడ. ముకుందాపురం. నిజాంపేట. జండాల వాగు, రాజీవ్ నగర్ తండా, సట్ పిట్ బస్తి .గ్రామాలలో వందలాది ప్రజానీకం పుష్పగుచ్ఛాలు చేతికి అందించి శాలువాలు కప్పి కప్పి. పూలు జల్లుతూ.. స్వాగతం పలికారు. ఇల్లందు సువర్చల అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో వందలాది మంది ఆటో డ్రైవర్లు ఆటోలు పెట్టుకొని స్వాగత ఏర్పాట్లు చేశారు.



అనంతరం గోవింద్ సెంటర్ లో బాణాసంచ కాల్చి స్వాగత సుమాంజలి ఆనంద వేడుకలు నిర్వహించారు. మీదుగా కొత్త బస్టాండ్ సెంటర్లో సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం బుగ్గ వాగు మీదుగా ఆంబజార్ నుండి జగదంబ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది జగదంప సెంటర్ లో వానసంచ కాల్చి కెసిఆర్ జిందాబాద్ హరిప్రియ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేసిన అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు హరీష్ రావు, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, లతోపాటు నియోజకవర్గ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, నన్ను ఆశీర్వదించి మరోసారి నాకు ఎమ్మెల్యేగా కొనసాగే అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, చేతుల మీదుగా నాకు అందే విధంగా సహకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపు కూడా ఇదే రకంగా సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే మహద్భాగ్యాన్ని కలిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదేండ్ల శ్రీనివాసరెడ్డి వార్డు మెంబర్స్ సయ్యద్ జానీ పాషా గిన్నారపు రాజేష్ కొక్కు సరిత భాగ్యలక్ష్మి ధనలక్ష్మి టిఆర్ఎస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వం

### మద్యం పై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ విద్యా,వైద్యం పై లేదు..

### మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి...



**చర్ల, ఆగస్టు 22 (మనం న్యూస్ ) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశ పెట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాల తోనే రానున్న ఎన్నికల్లో మరోసారి కేంద్రం లోను,తెలంగాణ రాష్ట్రంలో నూ డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కుంజ సత్యవతి అన్నారు... చర్ల మండలకేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలంలో మంగళ వారం చర్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది గా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మాట్లాడుతూ లిక్కర్ స్కామ్,భూ మాఫీయా,ఇసుక మాఫియా,డ్రగ్స్ మాఫీయా కు పాల్పడుతున్న అధికార పార్టీ అవినీతి ని ప్రజలు గమనిస్తున్నారని,దళిత బందు,,బీసీ బందు వంటి అమలు కాని హామీ లతో దళితులు, బీసీలు,నిరుద్యోగులు బీ ఆర్ ఎస్ పార్టీకి దూరం అయ్యారని, ఇప్పుడు గృహ లక్ష్మి పేరుతో మరో పథకం తీసుకువచ్చి పనికి మాలిన షరత్ లతో అసలయిన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని,నిరుపేదలకు రేషన్ కార్డులు,ఉచిత బియ్యం ఇవ్వలేని దీన స్థితిలో ప్రభుత్వం ఉందని,మద్యం పై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ద విద్యా, వైద్యం పై లేదని,దేశంలో మోడి పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంటే కేసీఆర్ పాలన అవినీతి కి ఆదర్శం గా ఉందని అన్నారు..రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు...ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గంకో కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శేషగిరి రావు,వెంబడి హరినాథ్,కార్యదర్శి కొండేటి చంద్ర శేఖర్,ముత్యాల తాతాజీ,చిడెం జగన్,పగడాల శ్రీధర్,గుమ్మల వేణు,కారం సురేశ్,మేడి స్వరూప్,సోడి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్.ప్రభుత్వమే.....

### గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కోరం



**ఇల్లందు, ఆగస్టు 22 (మనం న్యూస్):** రానున్నది కాంగ్రెస్ ప్రభు త్వమేనని జెడ్పీటిసి కోరం కనకయ్య పేర్కొన్నారు. ఇల్లందు పట్టణ పరిధిలో పలు వార్డులలో మంగళ వారం ఆయన పర్యటించారు. మెయిన్,రోడ్డు, ఆంబజార్, కూరగాయల మార్కెట్ తదితర వ్యాపార సముదాయాల్లో గడప గడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కరపత్రాలను అందజేశారు...ఈ కార్యక్రమంలో వారివెంట పట్టణ కాంగ్రెస్ నాయకులు,ఇల్లందు మండల సర్పంచులు, ఎంపీటీసీలు,పట్టణ మహిళా నాయకురాళ్ళు,కోరం అభిమానులు పాల్గొన్నారు....

## ఇల్లందులో అడిషనల్ డిఎంహెచ్ఓ ప్రైవేటు వైద్యశాలల తనిఖీ

### ఒకరిద్దరికీ శోకాజ్ నోటీసులు

**ఇల్లందు, ఆగస్టు 22 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ సుక్రత, ప్రోగ్రాం ఆఫీసర్. డాక్టర్ చైతన్య. డి పి హెచ్ ఎన్ ఓ అన్నా మేరీ. ఇల్లందు, రొంపేడు, డి డి ఓ, డాక్టర్ జి కవిత బృందం ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ పరిధిలోని ప్రైవేటు విద్యశాలల లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొందరు ఆర్.ఎం.పి పి.ఎం.పి



లతోపాటు ల్యాబ్ టెక్నీషియన్ అర్హతకు మించి వైద్యం చేస్తున్నట్లు పట్టణం నుండి పలువురు ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో స్పందించిన అధికార యంత్రాంగం పట్టణంలో కొల్లి ప్రైవేటు ఆర్.ఎం.పి పి.ఎం.పి ల్యాబ్ టెక్నీషియన్ లను వైద్యశాలలను పరిశీలించారు అర్హతకు మించిన వైద్యం చేస్తున్నారని మీ వద్ద ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు మాత్రమే వైద్యం చేయాలని సూచించారు. మేము మళ్లీ అతి త్వరలో విజిట్ చేయనున్నామని మేము వచ్చేసరికి మా సూచనల మేరకు వైద్యశాల ఉండాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన వైద్యశాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా హయ్యర్ ఆంటీబ్యాటిక్స్ వాడడం ఎంబీబీఎస్ ఆపై స్థాయిలో ఉండే హాస్పిటల్లో వాదిరిగా బెడ్స్ మైంటైన్ చేయటం అడ్మిట్ పెట్టుకొని ప్రాణాపాయ స్థితికి వచ్చిన తర్వాత వదిలివేయటం వల్ల ప్రజలకు చాలా నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు అర్హతకు మించి వైద్యం చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు.

## దాడి కేసు కొట్టివేసిన జ్యూడిషియల్ న్యాయమూర్తి

**భద్రాచలం, ఆగస్టు 22 (మనం న్యూస్):** దాడి కేసు కొట్టివేస్తూ భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు సుధీర్ఘ విచారణ అనంతరం పబ్బతి కుమార్ అనే వ్యక్తి పై కేసు కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన పాలకుర్తి సత్యనారాయణ అనే వ్యక్తి తనపై పబ్బతి కుమార్ అనే వ్యక్తి దాడి చేసి, కర్రతో కొట్టి, తీవ్రంగా గాయపరిచాడని 2013సం. లో భద్రాచలం పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టాడు.సాక్ష్యాధారాలు, కేసు పూర్వాపరాలు పరిశీలించి, సుధీర్ఘ విచారణ అనంతరం, భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి నిందితుడిని నిర్దో షి గా పేర్కొంటూ తీర్పు ఇచ్చారు. నిందితుని తరపున ప్రముఖ న్యాయవాది పామరాజు తిరుమలరావు కేసు వాదించారు.

## కారుణ్య నియామకాల కోసం ఇంటర్వ్యూలు

**ఇల్లందు, ఆగస్టు 22 (మనం న్యూస్):** ఇల్లందు ఏరియా జి.యం.జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు యస్ ఓ టూ జి.యం కార్యాలయం లో ముఖాముఖీ(ఇంటర్వ్యూ)



నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ ఓ టూ జి.యం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియా హాస్పిటల్ పర్సనల్ విభాగంనుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల, సమక్షంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.జి.యం(పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ అసిస్టెంట్లు స్వరూప రాణి, జి.రవి, తదితరులుపాల్గొన్నారు.

## 24వ తేదీన జెకె సి ఆర్ క్లబ్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

సింగరేణి సేవాసమితి వారి ద్వారా ఆయుర్వేద వైద్యశిబిరం ఈ నెల 24న ఉదయం 10.00 గంటల నుండి మ.2 గం.ల వరకు సి.ఇ.ఆర్.క్లబ్ జె.కె. కాలని నందు నిర్వహించబడునని ఇల్లందు ఏరియా జి.యం.జాన్ ఆనంద్ తెలిపారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ పట్టణప్రాంత ప్రజలు విశ్వనాధ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ హైదరాబాద్ ఉచిత



ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. షుగర్, పక్షవాతము, చర్మ, ఎయిడ్స్, సంతానం కోసం అన్నిరకముల క్యాన్సర్ దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు జరుపుతారని తెలిపారు.

## తుమ్మల అనుచరుల తిరుగుబాటు...

(మొదటి పేజీ తరువాయి)

నుండి గెలుపొందిన కందాళ ఉపేందర్‌రెడ్డి బిఆర్‌ఎస్‌లోకి వెళ్ల డంతో తుమ్మలకు ప్రాధాన్యత తగ్గింది. దీంతో పాలేరు అధికార పార్టీ రెండు గ్రూపులుగా చీలిపోయింది. పలుమార్లు తుమ్మల పాలేరులోనే పోటీ చేస్తానని బహిరంగ ప్రకటనలు చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్ పాలేరు అభ్యర్థిగా కందాళ ఉపేందర్‌రెడ్డి పేరు ప్రకటించి తుమ్మలకు షాకిచ్చారు. దీంతో తుమ్మల అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం సమావేశమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాలేరులోనే పోటీ చేయాలని, కందాళ ఓటమే ధ్యేయంగా పని చేస్తామని తీర్మానించారు.

**కాంగ్రెస్‌లోకి తుమ్మల..?**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం ఊపందుకుంది. హైదరాబాద్‌లో ఉన్న ఆయనను పలువురు అనుచరులు కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు తెలిపింది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని తుమ్మల నిర్ణయించుకున్నట్లు అనుచరులు చెబుతున్నారు. అయితే ఏ పార్టీ నుండి పోటీ చేస్తారనేది స్పష్టం కావాల్సింది. పలువురు అనుచరులు మాత్రం కాంగ్రెస్లో చేరి ఎన్నికల బరిలో ఉండాలని సూచించినట్లు సమాచారం. మొత్తానికి బిఆర్‌ఎస్‌లో టికెట్ల కేటాయింపు ప్రకంపనలు సృష్టిస్తోంది.

## పార్టీ సభ్యులే నా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

పడ్డ కష్టం నాకు తెలుసు.. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు రావడం కేవలం మీ వల్లే.. మీరు నన్ను రెండు సార్లు గెలిపించడం వల్లే..నా చేతుల్లో మంత్ర దండం ఉంది అంటే అది మీ చేతుల్లో ఉన్నట్టే... అది కేవలం అభివృద్ధి కోసమే పని చేశామన్నారు. కడుపు కట్టుకుని పనిచేశాం.. నేడు ప్రజలు మన వెంట ఉన్నారు అంటే అది కేవలం మనం చేసిన అభివృద్ధి, మన నిజాయితీ, నమ్మకం, నిబద్ధత అదే మన అస్థి..ఖమ్మం ప్రజలు ఎప్పుడూ ఎప్పుడూ అజయ్ అన్న ను గెలిపించారని సిద్దంగా ఉన్నారు. మళ్ళీ మనం హ్యాట్రిక్ కొట్టాలి.. అందుకు క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. నేటి నుండి కచ్చితంగా 100 రోజులు ఉన్నాయి.. మనం చేసిన అభివృద్ధి, సంక్షేమం వారికి తెలియచెప్పాలి..ఖమ్మంలో బిఆర్‌ఎస్ గెలుపు బాధ్యత మీదే.. మంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మన అభ్యర్థుల తరుపున ప్రచారం చేయాల్సి ఉంది.. అది దృష్టిలో పెట్టుకుని నడుం కట్టాలి. కేవలం మనం చేసిన అభివృద్ధిని చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు మనం గర్వంగా తల ఎత్తుకుని నడిచాం.. భవిష్యత్ లో మళ్ళీ అదే విధంగా తిరగాలంటే బిఆర్‌ఎస్ పార్టీనే గెలిపించుకోవాలన్నారు. నాకు ఖమ్మం నియోజకవర్గం టికెట్ కేటాయించినందుకు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి, మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు అన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

### 200 మందికి గాను రూ.77.04 లక్షలు..

### నేటి వరకు మొత్తం 5263 చెక్కులకు గాను రూ.22.37 కోట్లు పంపిణి

**ఖమ్మం, ఆగస్టు 22(మనం బ్యూరో) :** వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్‌ఎఫ్కి దరఖాస్తు చేసుకుని మంత్రి పువ్వాడ సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను వీడియోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా 206 మందికి గాను రూ.77.04 లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 5262 మందికి గాను రూ.22.37కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పువ్వడ పేర్కొన్నారు.

**ఎల్ఎల్ఆర్ పంపిణి చేసిన మంత్రి పువ్వాడ..**

పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న డ్రైవింగ్ లైసెన్స్ లను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారి కోసమే తాను స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దాదాపు 10 వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ఎర్పాటు చేశామని వివరించారు.డ్రైవింగ్ అనేది సాహసం, అత్యంత ప్రమాదకరంగా మారిందని తగు జాగ్రత్తలు తిస్కోకుండా వాహనాలు నడిపితే ప్రణలు కోల్పోవాల్సి వస్తుందని, తగు జాగ్రత్తలు లేకుండా వాహనాలు నడిపితే నడిపే వారికి, ఎదుటి వారు ఇరువురు ప్రమాదంలో పడతారని అన్నారు. వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా సరిన శిక్షణతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఎలాంటి వారి కోసమే తాను పువ్వాడ ఫౌండేషన్ ద్వారా ఖమ్మం నియోజకవర్గంలో యువతకు, ప్రజలకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లు ఇస్తున్నామన్నారు.పువ్వాడ ఫౌండేషన్ ద్వారా దాదాపు



10వేల మందికి రూ .50 లక్షలు తానే భరించి ప్రతిఒక్కరికీ లైసెన్స్ ఇవ్వాలని సంకల్పించామని ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేటి వరకు 4వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వటం సంతోషకరంగా ఉందన్నారు. జీవితం చాలా విలువైనది.. దాన్ని చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రాణాలు పోగొట్టుకోవడం, ఇతరుల ప్రాణాలు తీయడం సరింది కాదని కుటుంబంలో మన వారు కోల్పోతే ఆ బాధ పడే వారికే తెలుస్తుందని.. తేలికపాటి జాగ్రత్తలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవాలని హితువు పలికారు.కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, ఆర్‌టిఏ తోట కిషన్ రావు, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, కార్పొరేటర్ లు దండా జ్యోతి రెడ్డి, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ధనాల శ్రీకాంత్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్‌ఉద్దీన్, పాలడుగు పాపారావు, తోట వీరభద్రం, దడాల రఘు తదితరులు ఉన్నారు.

## రఘునాథపాలెంలో పొంగులేటి పర్యటన

**రఘునాథపాలెం, ఆగ ష్టు 22 (మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రాంక్యా తండా, మంగ్యా తండా, సూర్యతండా గ్రామాలను సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయం కూడా అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి



బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి, ఆరీఫ్, దేవ్ సింగ్, శంకర్ తదితరులు ఉన్నారు.

# ఐక్యతతోనే బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం

## –పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్



**తొర్రూరు, ఆగస్టు 22( మనం న్యూస్):** ఐక్యతతోనే బ్రాహ్మణుల సమస్యలు పరిష్కారమవుతాయని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బోప్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో పాలకుర్తి నియోజకవర్గ బ్రాహ్మణ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా కొల్లా వజ్జుల రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఏడునూతల ప్రవీణ్ కువార్, కోశాధికారిగా ఓలేటి వెంకటాచార్యులు ఎన్నికయ్యారు.పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాద్, బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్, బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మలు నూతన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్, సుధాకర్ లు మాట్లాడుతూ.... రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించి గౌరవం కల్పించాలన్నారు.బ్రాహ్మణ పక్షపాతి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తరపున 10 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు.కరీంనగర్, హైదరాబాద్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ లో బ్రాహ్మణులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే బ్రాహ్మణ పరిషత్ స్థాపనతో బ్రాహ్మణులకు సముచిత స్థానం లభించిందని, అంతకుముందు ఉన్న ప్రభుత్వాలు బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు.బ్రాహ్మణులులలో అనేక మంది నిరుపేదలు ఉన్నట్లు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబాలలో వెలుగులు నింపేలా వేలాది మంది అర్చకులకు గౌరవ వేతనం అందిస్తున్నాడని గుర్తు చేశారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్కు ప్రతి ఏటా కోట్లాది నిధులను కేటాయించి నిరుపేద బ్రాహ్మణులకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నాడన్నారు.బ్రాహ్మణులకు వేతనాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు. బ్రాహ్మణ పరిషత్కు రూ. 100 కోట్లు కేటాయించి బ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంచారని, హిందూ ధర్మాన్ని రక్షించడానికే 9 ఎకరాలలో రూ. 12 కోట్లతో బ్రాహ్మణ సదన్ను నిర్మించడం శుభపరిణామన్నారు.తొర్రూరు, పాలకుర్తి మండలాల్లో బ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, తొర్రూరులో వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం, వేద పాఠశాల కొరకు ప్రభుత్వం భూమి కేటాయించాలని కోరారు.బ్రాహ్మణుల సౌకర్యార్థం తొర్రూరు పట్టణంలో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు తమ్మెర విశ్వేశ్వర రావు, వీరభద్రరావు, గంగు శ్రావణ్ శర్మ, రఘు శర్మ, ఓలేటి వెంకటాచార్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు, ఓలేటి లక్ష్మణాచార్యులు, కొల్లావజ్జుల రమేష్, అలహరి శ్యామ్, ఉప్పల సురేష్ బాబు, విజయ్ కుమార్, రాంబాబు, నరసింహమూర్తి , సుదీర్, పండిత్ కె వి సింగ్, రాము, పోలంపల్లి రమణ శర్మ, అన్నావజ్జుల ప్రసాద్ శర్మ, చక్రవర్తుల వరదరాజు, రాజేష్ గుగ్గిళ్ళ శ్రీరామ్ శర్మ, రాజేష్ శర్మ, పవన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చీకటాయపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక....

## పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తా : నూతన అధ్యక్షుడు దుండి వీరన్న



**తొర్రూర్, ఆగస్టు 22 (మనం న్యూస్):** మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్స్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా దుండి వీరన్న, ప్రధాన కార్యదర్శి చిన్నాల ధనంజయ్, ఉపాధ్యక్షులు ఆలకుంట్ల సైదులు, మహిళా అధ్యక్షురాలుగా వేల్పుగొండ శోభ, మహిళా ఉపాధ్యక్షురాలు బొలగాని ఊర్మిళ, యూత్ అధ్యక్షులు గజ్జి మహేష్, యూత్ ఉపాధ్యక్షులు భాషబోయిన ప్రశాంత్,యూత్ ప్రధాన కార్యదర్శి కొండ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుగొండ చిన్న వెంకన్న,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూర్గుల సైదులు, బీసీ సెల్ అధ్యక్షులు ఓడపెల్లి కంట్లూ,బీసీ సెల్ ఉపాధ్యక్షులు కొండ రామచంద్రు, మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఎం.డి షబ్బీర్, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.కె లతీఫ్, కిసాన్ సెల్ అధ్యక్షులు వేల్పుగొండ వెంకటనర్సు, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులుగా వేల్పుగొండ ముత్తయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుండి వీరన్న మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మేకల కుమార్, అశోక్ రెడ్డి, ధర్మారపు మహేందర్, నాగిరెడ్డి, జినుగా రవీందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండ రవి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, మండల నాయకులు ఎద్దు మహేష్, మహిబూబ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**పెద్దవంగర, ఆగస్టు 22, (మనం న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలైన ఉప్పరగూడెం, పోచంపల్లి, కోరిపల్లి, గంట్లకుంట పాఠశాలలో జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన పెద్దవంగర, వడ్డేకొత్తపల్లి, బొమ్మకల్లు, చిట్యాల ప్రాథమిక పాఠశాలలో, అవుతాపురం, ఆర్సి తండా, పోచారం తదితర పాఠశాలలో సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 22 వేల పైచిలుకు ఉపాధ్యాయపోస్టులు, ప్రధానోపాధ్యాయులను, ఎంఈఓ, డిఈఓ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయని, వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాలని కోరారు, పోరాడే శక్తి ఉన్న టి పి టి ఎఫ్ సంఘం సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్, వల్లల శ్రీనివాస్, కూరపాటి ఆంజనేయులు, కోట వెంకటేశం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ తిరుగులేని నాయకుడు రెడ్యానాయక్

## –డోర్నకల్ అసంబ్లీ టికెట్ ఖరారు హర్షనీయం

## –దంతాలపల్లి ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి



**దంతాలపల్లి, ఆగస్టు22(మనం న్యూస్) :** డోర్నకల్ నియోజక వర్గంలో ఆరు సార్లు శాసన సభ్యులుగా గెలుపొంది,మంత్రిగా అనుభవం గల తిరుగు లేని,ఎదురు లేని నాయకుడు డి యస్ రెడ్యానాయక్ అని దంతాలపల్లి ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి అన్నారు.మంగళవారం ఆమె మనం న్యూస్ తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చారని అన్నారు. అందులో రెడ్యానాయక్ ముక్యులని అన్నారు,నిత్యం నియోజకవర్గం లొనే ఉంటూ ప్రజల బాగోగులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,సాదా సీదగా ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తీరుస్తూన్న నాయకుడు, సొంత ఇటివారిలా ప్రజలను చూసుకుంటూ మారుమూల గ్రామాల నుండి తండాల వరకు అభివృద్ధి చేయడంలో ఆయనకు సాటి లేరు అనేవిదంగా పలు అభివృద్ధి పనులు చేస్తూ,నియోజకవర్గం దేవాలయం ప్రజలే దేవుళ్లుగా భావించే గొప్ప వ్యక్తిత్వం గల నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు,ప్రజలు గుండెల్లాపెట్టుకొని చూసుకునే నాయకుడు అన్నారు,మళ్ళీ ప్రజలు దీవించి ఈసారి కూడా అధిక మెజారిటీతో డోర్నకల్ శాసన సభ్యుడిగా గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు,ఆయనకు మళ్ళీ అవకాశం ఇచ్చినఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ యస్ పార్టీకి కృతజ్ఞతలి తెలిపారు

# ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు



**గార్ల, ఆగస్టు 22(మనం న్యూస్):** భారత దేశం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన తొలి కలం వీరుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలను మంగళవారం గార్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వద్ద షోయబుల్లాఖాన్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించి పత్రిక స్వేచ్ఛ కాపాడేందుకు సాగించిన పోరాటా పటిమలను మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ యు డబ్ల్యూ జె ఐజెయు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, సంఘం సభ్యులు నేలం శ్రీనివాస్, రూపన్ శంకర్, కృష్ణ కుమార్, మాదా శ్రీకాంత్, ఈశ్వర లింగం, వజ్రం నాగేశ్వరరావు, జంపాల విశ్వ, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖదీర్ బాబా, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం డి షఫీ, మెరుగు వినోద,ఏసుమళ్ళ రాజశేఖర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ కు గజ మాల తో స్వాగతం'



**బయ్యారం, ఆగస్టు 22(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గా రెండవసారి ఖరార య్యాక బయ్యారం విచ్చేసిన హరిప్రియ హరిసింగ్ నాయక్ ను బయ్యారం గార్ల మండలాల బి ఆర్ ఎస్ అధ్యక్షులు తాతా గణేష్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ బయ్యారం మండల ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, నాయకులు లింగాల ఉమేష్, గార్ల ఎం పి పి మూడు చౌహాన్, రైతుబంధు అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, పానుగంటి రాధాకృష్ణ, బయ్యారం కొత్తపేట, గార్ల సర్పంచ్ లు దనసరి కోటమ్మ, ఇర్పా మమత, అజ్మీరా బన్సిలాల్, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.అర్.ఎస్ నాయకులకు రెడ్యానాయక్ పరామర్శ



**కురవి, ఆగస్టు 22 (మనం న్యూస్) :** కురవి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు పెద్ది.వెంకన్న, బాలపాల ఎంపిటిసి పిట్టల. రమణ వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో గాయపడి మహబూబాబాద్ లోని పలు హాసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారిని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పరామర్శించారు. వారి వెంట జిల్లా గ్రథాలయ చైర్మన్ గుడిపూడి.నవీన్ రావు, జిల్లా నాయకులు బజ్జూరి. పిచ్చిరెడ్డి,బి.అర్.ఎస్ కురవి మండల అధ్యక్షుడు తోట. లాలయ్య ,యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, బానోత్.రాము, మాలోత్.సూర్య తదితరుల పాల్గొన్నారు.